# Toughening up to face challenges

## 15-hour coding marathon held at MJCET

STAFF REPORTER
HYDERABAD

Over 160 students from various engineering colleges in the city assembled at Muffakham Jah College of Engineering and Technology on Sunday to put their creative skills to good use in finding solutions to various problems.



Students taking part in a workshop on coding at Muffakham Jah College of Engineering and Technology in the city on Sunday. ▪K.V.S. GIRI

**Different themes**

During a 15-hour workshop, which started at 7 a.m., the participants, who were divided into 40 groups, were given real-time challenges and they were asked to develop their own project by selecting one of the 16 given themes, including agriculture and healthcare.

The coding marathon was no less than a hacking extravaganza for computer nerds and gizmo geeks. The event was organised by Computer Science and Engineering Department under the aegis of Computer Society of India (CSI) in collaboration with Entrepreneurship Cell (E-cell), MJCET.

"This marathon will help participants excel in Smart India Hackathon organised by the Government of India, and other globally-acclaimed hackathons," said Deeba Mahreen, a final year engineering student and the organiser of the event.

To,
The Advisor-cum-Director, MJCET.
News Paper: Hindu
Page No. 2 Date 28-1-19

MP.2
28

Muffakham Jah College of Engineering and Technology
SMN CENTRAL LIBRARY
Hyderabad-500 034

# MJCET conducts Hackathon

**Hyderabad:** Muffakham Jah College of Engineering and Technology (MJCET), continuing with its legacy of being in sync with the trending technologies, held this year's, Hack Revolution (Hackathon-15 hours of collaborative computer programming). This was fifth edition of Hackathon being conducted at MJCET Hyderabad on Sunday.

The event witnessed the collaboration of the brightest and sharpest minds. With over 150 participations in form of 40 teams from the most distinguished colleges all across the city including Vasavi, VJIT, Gokaraju Rangaraju, Deccan, Shadan, MGIT, Islamia and many more. This 15-hour Coding Marathon was a power-packed fiesta which was no less than a hacking extravaganza for computer nerds and gizmo geeks. It encouraged the hidden and upcoming talent among students. It was organised by the Computer Science & Engineering Department under the aegis of Computer Society of India (CSI) in collaboration with Entrepreneurship Cell (E-cell), MJCET. The event was sponsored by Xtreme IT Solutions and Bothook.



The event commenced at 7:00 am on the 27th of January and ran successfully for a 15-hour period up until 10 pm wherein the participants were required to develop their own project by selecting one of the 16 given trending themes. The event also served as a preparatory step for our participants which will enable them to excel in Smart India Hackathon organised by the Government of India and other globally acclaimed Hackathons.

Professional mentorship was provided by seasoned experts practicing in the industry which served as a great tool of guidance to our participants. Reviews were conducted at regular intervals wherein the project ideas pitched by each of the teams were assessed by the judging panel comprising of industry experts including Syed Nisar Ul Haq - Technology Analyst, Infosys and Mohammed Imran Khan - Business Technology Analyst, Deloitte and experienced Academicians Syed Akbar Hashmi and Mohammed Riyazuddin, Assistant Professor, MJCET who analyzed all the projects keenly.

To,
The Advisor-cum-Director, MJCET.
News Paper: Hans India
Page No. 7 Date 28-1-19

HLP.7
28
Muffakham Jah College of Engineering and Technology
SMN CENTRAL LIBRARY
Hyderabad-500 034

## మెరుగైన జీవనానికి

# 'యాప్'ల అండ

- వినూత్న ఆలోచనలతో విద్యార్థుల ప్రతిభ
- ముఫకంజాలో 'హ్యాక్ రివల్యూషన్'

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: మానవ జీవనంలో ఉన్నత ప్రమాణాలకు 'యాప్'లు, వినూత్న పరికరాల రూపకల్పనకు విద్యార్థులు తమ మేధస్సును ఒడిసిపట్టారు. సృజనాత్మక శైలికి అధునిక సాంకేతికత కలబోసి విభిన్న యాప్‌లు రూపొందించారు. బంజారాహిల్స్‌లోని సుల్తాన్ ఉల్‌ఉలూమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఎస్‌యూఈఎస్) అనుబంధ ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాల వేదికైంది.

- బంజారాహిల్స్‌లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాల (ఎంజేసీఈటీ) ఆధ్వర్యంలో ఆదివారం 'హ్యాక్ రివల్యూషన్' పేరిట హ్యాకథాన్ (15 గంటల ఏకధాటి కంప్యూటర్ సహకార ప్రోగ్రామింగ్) నిర్వహించారు. ఎంజేసీఈటీ ఆధ్వర్యంలో ఇది ఐదవ హ్యాకథాన్. కళాశాల ఎంట్రప్రెన్యూర్‌షిప్ సెల్(ఈ-సెల్), కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీఎస్ఐ) సంయుక్త సహకారంతో నిర్వహించారు. నగరవ్యాప్తంగా సీబీఐటీ, వాసవి, షాదాన్, డెక్కన్, ఎంజీఐటీ, వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి, ఇస్లామియా, గోకరాజు రంగరాజు తదితర



ముఫకంజా కళాశాలలో నిర్వహించిన 'హ్యాక్ రివల్యూషన్' కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు

22 కళాశాలల నుంచి దాదాపు 200 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు 54 బృందాలుగా ఏర్పడి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌యూఈఎస్ గౌరవ కార్యదర్శి జాఫర్ జావేద్, ఎంజేసీఈటీ డైరెక్టర్ డా. బషీర్ అహ్మద్, డీన్ ఫర్హతుల్లా హుస్సేనీ విద్యార్థులను అభినందించారు.

వ్యవసాయం, పరిశ్రమలు, రక్షణ, ఆటోమేటెడ్ కమ్యూనికేటింగ్, వైద్యరంగం, ఆహారం తదితర 16 అంశాల్లో విద్యార్థులు ప్రతిభ చాటారు. కళాశాల అధ్యాపకులు నవీద్ సహా వివిధ రంగాలు, సాఫ్ట్‌వేర్ సంస్థలకు చెందిన సయ్యద్ నిస్సార్, మహ్మద్ ఇమ్రాన్ ఖాన్, అక్బర్ హష్మీ, కళాశాల సీనియర్ అధ్యాపకులు కార్యక్రమాన్ని పర్యవేక్షించడంతో పాటు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

### సౌరశక్తితో..

సౌరశక్తిని గ్రహించే సోలార్ ప్యానెళ్లను మరింత శక్తివంతంగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు ఈ విద్యార్థినులు. ప్రకృతి వరప్రసాదంగా లభించే సౌరశక్తిని గ్రహించేందుకు నివాసాలపై, ఎత్తైన ప్రదేశాలపై సౌర పలకలను ఏర్పాటు చేస్తుంటారు. సౌర పలకలకు ఇరువైపులా 'సెన్సార్లు' అమర్చడం వల్ల అవి.. సూర్యుడి గమనాన్ని గుర్తించి తమ కోణాన్ని మార్చుకొనే వీలుందని విద్యార్థినులు సానియా బేగం, బుష్రా బేగం, సుబియా తమ్కీన్, పుల్లి బేగం తెలిపారు. ఈ వ్యవస్థతో 40శాతం వరకు అదనంగా శక్తిని గ్రహించే వీలుంటుందని వివరించారు.





### ఆసుపత్రిని గుర్తించేందుకు..

ఒక వ్యక్తి ఆరోగ్య స్థితిని అంచనా వేసి అతనికి తక్షణ సాయం అందించే యాప్‌ను 'హాస్పిటల్ ఫైండర్' పేరిట రూపొందించారు వాసవి కళాశాల ఐటీ విభాగ విద్యార్థులు అభిషేక్, శ్రావ్య, అభిజిత్. ఈ యాప్ ద్వారా ఓ వ్యక్తి గుర్తు తెలియని ప్రాంతంలో అనారోగ్యానికి గురైనప్పటికీ.. అతనికి అవసరమైన వైద్య సాయం తక్షణమే అందే ఆస్కారం ఉంటుందన్నారు. అంతేగాక అతనికి కలిగిన ఇబ్బందిని ఈ యాప్ వెల్లడిస్తుందని తెలిపారు.



### ఆకట్టుకున్న 'క్వాడ్ కాప్టర్'

తక్కువ ఖర్చుతో ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు రూపొందించిన ఈ చిన్న యంత్రం సహాయంతో భిన్న రంగాల్లో, విభిన్న ప్రదేశాల్లో విస్తృత స్థాయి తనిఖీ, అంతర్గత ప్రదేశాల శోధన నిర్వహించవచ్చు. ముఖ్యంగా ఏరియల్ సర్వే విషయంలో ప్రభావవంతంగా పనిచేస్తుందని బృంద సారధి ఫర్హాన్ తెలిపారు. 1, 1.5 కిమీల పరిధిలో మిలిటరీ ఆపరేషన్లనూ చేపట్టవచ్చన్నారు. ముఖ్యంగా విశాలమైన ప్రదేశంలో ఉన్న పంటపొలాల బాగోగుల స్థితిని సరిగ్గా అంచనా వేయవచ్చని వివరించారు. బృందంలో విద్యార్థులు జాకీర్, జెయిన్, జుబేద్ ఉన్నారు.

### ప్రమాదకర పరిస్థితుల్లో..

దురదృష్టకర పరిస్థితుల్లో ప్రమాదం సంభవించినప్పుడు ఆ సమాచారాన్ని తక్షణమే సమీప రక్షిత ప్రదేశాలకు చేరవేసే సమాచార వ్యవస్థను 'డొమైన్ స్మార్ట్ వెహికల్' పేరిట విద్యార్థులు వినూత్న 'యాప్'ను రూపొందించారు. 'స్మార్ట్ కార్ క్రాష్ డిటెక్షన్' అంశం ఆధారంగా దీన్ని అభివృద్ధి పరుస్తున్నామని బృంద నాయకుడు సయ్యద్ సొబాన్, మహ్మద్ ముఖ్రమ్, ఎంఏ కరీమ్ తెలిపారు. ఈ యాప్‌ను వాహనంలోని 'జీపీఎస్'కు అనుసంధానించడం ద్వారా ఏదైన ప్రమాదం జరిగినప్పుడు ఆ సమాచారం సమీపంలోని వైద్య, పోలీసు విభాగాలకు దానంతట అదే చేరిపోతోంది. దీంతో సహాయ చర్యలు తక్షణమే అందే ఆస్కారం ఉంటుంది. అంబులెన్సుకు ఈ యాప్‌ను అనుసంధానించడం ద్వారా ఆ వాహనం ప్రయాణించే మార్గంలో 'రెడ్ సిగ్నల్' ఉన్నా.. వాహనం సిగ్నల్‌ను సమీపించగానే 'గ్రీన్ సిగ్నల్'గా మారే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని వివరించారు.



To,
The Advisor-cum-Director, MJCET.
News Paper: Enadu
Page No. 3 Date 28-1-19

Muffakham Jah College of Engineering and Technology
SMN CENTRAL LIBRARY

ంద్,

# ముఫకంజా ఇంజనీరింగ్ కాలేజీలో 'హ్యాకథాన్'



హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు



బంజారాహిల్స్: రోడ్ నెం.3లోని ముఫకంజా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో వేగవంతంగా విస్తరిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన హ్యాకథాన్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. హ్యాక్ రెవల్యూషన్ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన 40 టీమ్‌లు పాల్గొన్నాయి. వాసవి, వీజేఐటీ, గోకరాజు రంగరాజు, దక్కన్, షాదన్, ఎంజీఐటీ, ఇస్లామియా తదితర కళాశాలలకు చెందిన 150 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఈ కార్యక్రమాన్ని కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఎంటర్‌ప్రిన్యూర్‌షిప్ సెల్(ఈ–సెల్) ఈ ఈవెంట్‌ను నిర్వహించింది. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను ఇక్కడ ప్రదర్శించారు. 16 థీమ్ ప్రాజెక్టులు విశేషంగా ఆకట్టుకున్నాయి. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తుండగా ఇందులో అవకాశం పొందడానికి ఈ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. సాంకేతిక పరిశోధకులు నిసార్ ఉల్హక్, మహ్మద్ ఇమ్రాన్ ఖాన్, మహ్మద్ రియాజుద్దీన్, సయ్యద్ అక్బర్ హష్మి తదితరులు ఈ ప్రాజెక్టులను పరిశీలించారు. విజేతలకు సుల్తాన్ ఉల్ ఉలూం ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ కార్యదర్శి జాఫర్ జావెద్, ఎంజేసెట్ డైరెక్టర్ డాక్టర్ బషీర్ అహ్మద్ బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫర్హతుల్లా హుస్సేని, డాక్టర్ ఎఎ మోయిజ్ ఖైసర్, డాక్టర్ సయ్యద్ షబ్బీర్ అహ్మద్, ఎండి. జైనుద్దీన్ నవీద్ తదితరులు పాల్గొన్నారు.

To,
The Advisor-cum-Director, MJCET.
News Paper: Sakshi
Add.
Page No. 14 Date 28-1-19

Muffakham Jah College of Engineering and Technology
SMN CENTRAL LIBRARY
Hyderabad-500 034
ddl
SICPL4
28



ప్రాజెక్టులను సిద్ధం చేస్తున్న ఇంజనీరింగ్ విద్యార్థులు

## అబ్బురపర్చిన హాక్ రెవల్యూషన్

**బంజారాహిల్స్, జనవరి 27(ఆంధ్రజ్యోతి):** బీటెక్ విద్యార్థులు 15 గంటల పాటు నిర్విరామంగా కంప్యూటర్‌పై పనిచేసి భవిష్యత్ తరాలకు ఉపయోగపడే ప్రాజెక్టులు రూపొందించారు. బంజారాహిల్స్ ముఫకంజా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆవరణలో ఆదివారం హాక్ రెవల్యూషన్ పేరిట ఆదివారం కార్యక్రమం నిర్వహించారు. వాసవి, వీజేఐటీ, గోకరాజు రంగరాజు, డెక్కన్, షాదన్, ఎంజీఐటీ విద్యాసంస్థల్లో ఇంజనీరింగ్ చదువుతున్న 150 మంది విద్యార్థులు 15 గంటలపాటు కంప్యూటర్ ముందు కూర్చొని తాము చదువుకున్న అంశాలను క్రోడీకరిస్తూ ప్రాజెక్టులు సిద్ధం చేసి అబ్బురపరిచారు.

To,
The Advisor-cum-Director, MJCET.
News Paper: Andhra - Jyothi
Addl. Page No. 14   Date 28-1-19


Muffakham Jah College of Engineering and Technology • Hyderabad
SMN CENTRAL LIBRARY
AYP.14 Addl 28

## ముఫఖంజాలో 'హ్యాకథాన్'

బంజారాహిల్స్ : బంజారాహిల్స్ రోడ్ నం. 3లోని ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాలలో 'హ్యాక్ రెవల్యూషన్' పేరుతో 15గంటల పాటు నిర్విరామంగా హ్యాకథాన్ కొనసాగింది. నగరంలోని పలు ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 150 మంది విద్యార్థులు 40 జట్లుగా ఏర్పడి సొంతంగా ప్రాజెక్టులు తయారు చేశారు. హ్యాకథాన్‌లో పాల్గొంటున్న విద్యార్థులకు ఇన్ఫోసిస్ టెక్నాలజి అనలిస్ట్ సయ్యద్ నిస్సార్ ఉల్ హక్, డెలాయిట్ బిజినెస్ టెక్నాలజి అనలిస్ట్ ఇమ్రాన్‌తో పాటు పలువురు నిపుణులు మార్గదర్శనం చేశారు. ముఫకంజా ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డా.బషీర్ అహ్మద్, డీన్ ఫర్హతుల్లా హుస్సేనీ పాల్గొన్నారు.

To,
The Advisor-cum-Director, MJCET.
News Paper: Namaste-Telangana
Add. Page No. 12 Date 28-1-19

- NTP, 19
28
add

Muffakham Jah College of Engineering and Technology
SMN CENTRAL LIBRARY
Hyderabad-500 034